# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 18 సంచిక: 330 | ఆదివారం, 27 జూలై 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com



MHR TV
www.MHRtv.com




## బీసీలకు న్యాయం చేసేది కేసీఆర్ ఒక్కరే

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి
కేసీఆరే వచ్చిండని భావించి ఆశీర్వదించండి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
పరకాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

గతంలో బీసీలకు న్యాయం చేసింది, రేపు కూడా బహుజనులకు సరైన ప్రాధాన్యత ఇచ్చేది కేసీఆర్ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరకాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లు పంపిణీ చేసిన కేటీఆర్, స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజారిటీలతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు సెట్ అవుతారని చెప్పారు. దేశంలోనే అతి పెద్ద కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో 25 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన కీటెక్స్ సంస్థను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తాము చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలన్న కాంగ్రెస్ గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. కాకతీయ టెక్స్ టైల్ పార్కులో కాలువ నిర్మాణానికి జనవరిలో మిగతా 2లో..



## జస్టిస్ ఘోష్ రిపోర్టు సిద్ధం

నేడు కాళేశ్వరం నివేదికను ప్రభుత్వానికి అందించే అవకాశం
నివేదిక అందితే వచ్చే క్యాబినెట్‌లో పీసీ ఘోష్ నివేదిక ప్రవేశపెట్టే అవకాశం
ఇప్పటికే విద్యుత్ సంస్థల్లో అక్రమాలపై ప్రభుత్వానికి అందిన జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ కమిషన్ నివేదిక

### హైదరాబాద్ చేరుకున్న కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకోనుంది. జస్టిస్ పీ.సీ. ఘోష్ నేతృత్వంలోని కమిషన్ తన నివేదికను సోమవారం ఉదయం ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉంది. ఈ నివేదికతో పాటు, ఇప్పటికే విద్యుత్ సంస్థల్లో అక్రమాలపై జస్టిస్ మదన్ భీమ్‌రావ్ లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదికను కూడా నేడు జరగబోయే క్యాబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. జస్టిస్ ఘోష్ నివేదిక అందిన తర్వాత, ఈ రెండు కమిషన్ల నివేదికలను మంత్రివర్గం ఆమోదించాల్సి ఉంది. క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాతే ఈ నివేదికలపై ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ రెండు కమిషన్ల నివేదికలు రాష్ట్రంలో వివిధ మిగతా 2లో..



## టీమిండియా అద్భుతం.. టెస్ట్ డ్రా

ముగిసిన ఓల్డ్ ట్రాఫర్డ్ టెస్టు
రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్లకు 425 పరుగులు చేసిన టీమిండియా
గిల్ 103 పరుగులు, కేఎల్ రాహుల్ 90 పరుగులతో కీలక ఇన్నింగ్స్ లు
అజేయ సెంచరీలతో అదరగొట్టిన జడేజా, సుందర్
ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లిన భారత బ్యాటర్లు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

టీమిండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన నాలుగో టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఒకానొక దశలో ఓటమి తప్పదనుకున్న టీమిండియా... కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సాధించిన అద్భుత శతకాలు, కేఎల్ రాహుల్ కీలక ఇన్నింగ్స్ సాయంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించగలిగింది. తద్వారా సిరీస్ సమం చేసేందుకు ఆశలు సజీవంగా నిలుపుకుంది.

**భారత్ రెండో ఇన్నింగ్స్... పోరాడిన బ్యాటర్లు**

నిన్న నాలుగో రోజు ఆటలో 311 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన మిగతా 2లో..

## కన్న బిడ్డను బస్టాండ్‌లో వదిలేసి

ఇన్‌స్టాగ్రామ్ లవర్‌తో లేచిపోయిన మహిళ
బిక్కుబిక్కుమంటూ ఏడుస్తూ కూర్చున్న చిన్నారి
స్థానికులు గమనించి ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి
నల్గొండ జిల్లాలో దారుణ ఘటన



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన యువకుడి మోజులో పడిన ఓ మహిళ కన్న కొడుకునే కాదనుకుంది. ఇంట్లో నుంచి పారిపోయి వచ్చిన మహిళ.. ఐదేళ్ల కుమారుడిని అనాథగా బస్టాండ్‌లో వదిలేసి ప్రియుడితో వెళ్లిపోయింది. బిక్కుబిక్కుమంటూ బస్టాండ్‌లో ఏడుస్తూ కూర్చున్న చిన్నారిని స్థానికులు గమనించి ఆరా తీయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నల్గొండ బస్టాండ్‌లో ఈ దారుణం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన పాతికేళ్ల మహిళకు ఇన్‌స్టాగ్రామ్‌లో నల్గొండకు చెందిన ఓ యువకుడితో మిగతా 2లో..



## విచారణకు హాజరుకాలేను!

పార్లమెంట్ సమావేశాలకు వెళ్లాలి
సిట్ అధికారులకు సమాచారం
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
త్వరలో విచారణ తేదీని ప్రకటించే ఛాన్స్

02



## మాపై కోపముంటే జైల్లో పెట్టండి

విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు
మాజీ మంత్రి హరీశ్‌రావు
ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థినుల పరామర్శ

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

"సీఎం రేవంత్‌రెడ్డి.. మాపై కోపం ఉంటే జైల్లో పెట్టండి.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు" అని మిగతా 2లో..



## సరోగసి పేరుతో చైల్డ్ ట్రాఫికింగ్

సృష్టి క్లినిక్ కేసులో సంచలన విషయాలు వెల్లడించిన పోలీసులు
వేరే మహిళకు పుట్టిన బిడ్డను తీసుకొచ్చి సరోగసి ద్వారా పుట్టిందని నమ్మించారు
ఢిల్లీకి చెందిన గర్భిణిని ఫ్లైట్‌లో విశాఖకు తీసుకొచ్చి డెలివరీ
ఆ బిడ్డనే దంపతులకు ఇచ్చారు
బిడ్డను ఇచ్చినందుకు ఢిల్లీకి చెందిన మహిళకు రూ.90వేలు ఇచ్చారు

సరోగసి కోసం దంపతుల దగ్గర మొత్తం రూ.40 లక్షలు వసూలు చేసిన డా.నమ్రత : డీసీపీ రష్మి పెరుమాళ్

02

## ఎఫ్ఐఆర్‌లో సంచలనాలు

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై కేసు నమోదు
ఐవీఎఫ్ ప్రొసీజర్ పేరుతో రూ.30 లక్షల వసూళ్లు
విశాఖ బ్రాంచ్‌లో శాంపిల్ కలెక్షన్‌పై అనుమానాలు



## కొంపలో కుంపటి..

కొండాపూర్‌లో సర్వీస్ అపార్ట్మెంట్‌లో రేవ్ పార్టీ
పక్కా సమాచారంతో పట్టుకున్న ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు
2 కేజీల గంజాయి సీజ్, 9 మంది అరెస్ట్

02

## అన్నీ ఆలోచించే రాజీనామా

నా రాజీనామా వెనుక ఎలాంటి కుట్రలేదు
బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే పదవికీ రిజైన్ చేస్తా
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

02





# జస్టిస్ ఘోష్ రిపోర్టు సిద్ధం

మొదటిపేజీ తరువాయి

అంశాలపై కీలక సిఫార్సులు చేసి ఉంటాయని భావిస్తున్నారు. కాగా, విద్యుత్ సంస్థల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిన జస్టిస్ మదన్ భీమ్‌రావ్ లోకూర్ కమిషన్ తన నివేదికను ఇప్పటికే ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదికలో విద్యుత్ రంగంలో జరిగిన అవకతవకలపై లోతైన విశ్లేషణ, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఉన్నట్లు సమాచారం. జస్టిస్ ఘోష్ నివేదికతో పాటు, ఈ రెండు నివేదికలు అధికారికంగా విడుదలైన తర్వాత వాటిలోని వివరాలు, ప్రభుత్వ తదుపరి చర్యలపై స్పష్టత వస్తుంది. ఈ నివేదికలు రాష్ట్ర పాలనలో కీలక మార్పులకు దారితీయవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# మాపై కోపముంటే జైల్లో పెట్టండి

మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆదివారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. సాంబార్‌లో కూడా పురుగులు వస్తున్నాయని విద్యార్థినులు చెబుతున్నారన్నారు. ''గురుకులాల్లో మెనూ ప్రకారం తిండి పెట్టట్లేదు. రేవంత్‌రెడ్డి నుంచి మాటలు కాదు.. చేతలు కావాలి. ఈ సారి కలుషిత ఆహారం కేసులు వస్తే చర్యలు తీసుకుంటానని సీఎం అన్నారు. సీఎం మాటలు అధికారులు వినట్లేదా? ఢిల్లీకి వెళ్లడానికి ఆయనకు సమయం ఉంటుంది. విద్యార్థుల సమస్యలపై చర్చించడానికి లేదా? ఈ అంశంపై అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చించాలి. మానవహక్కుల కమిషన్, హైకోర్టు ఈ ఘటనల్ని సుమోటోగా తీసుకోవాలి. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది''అని హరీశ్‌రావు అన్నారు.

# ఎఫ్ఐఆర్‌లో సంచలనాలు

- **సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై కేసు నమోదు**
- **ఐవీఎఫ్ ప్రొసీజర్ పేరుతో రూ.30 లక్షల వసూళ్లు**
- **విశాఖ బ్రాంచ్‌లో శాంపిల్ కలెక్షన్‌పై అనుమానాలు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

హైదరాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై నమోదైన కేసు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. గోపాలపురం పోలీసులు ఈనెల 25న ఈ కేసును నమోదు చేసినట్లు అధికారికంగా ధృవీకరించారు. రాజస్థాన్‌కు చెందిన బాధితురాలు సోనియా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు సోనియా తన ఫిర్యాదులో, గత సంవత్సరం ఆగస్టు నెలలో డాక్టర్ నమ్రతను సంప్రదించామని పేర్కొంది. సంతానం కోసం ఐవీఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) ప్రొసీజర్ చేయించాలని నిర్ణయించుకున్నామని తెలిపింది. అయితే, ప్రొసీజర్ కోసం డాక్టర్ నమ్రత ₹30 లక్షల రూపాయలు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ మొత్తంలో ₹15 లక్షలు చెక్కు రూపంలో, మిగతా ₹15 లక్షలు బ్యాంక్ అకౌంట్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసినట్లు బాధిత దంపతులు తెలిపారు. అంతేకాక, కేవలం మెడికల్ టెస్టులకే ₹66,000 అదనంగా తీసుకున్నారని సోనియా ఆరోపించింది. ప్రొసీజర్‌లో భాగంగా సోనియా దంపతులను విశాఖపట్నంలోని మరో బ్రాంచ్‌కి పంపించారని, అక్కడ శాంపిల్ కలెక్షన్ జరిగింది అని ఫిర్యాదులో వివరించారు. అయితే, ఈ ప్రక్రియలో అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసును గోపాలపురం పోలీసులు బీఎన్ఎస్ 61, 316, 318, 335, 336, 340 సెక్షన్ల కింద నమోదు చేశారు. ఇవి మోసం, దొంగతనం, బలవంతం, ఇతర క్రిమినల్ నేరాలకు సంబంధించిన సెక్షన్లు కావడం గమనార్హం.

# విచారణకు హాజరుకాలేను!

- **పార్లమెంట్ సమావేశాలకు వెళ్లాలి**
- **సిట్ అధికారులకు సమాచారం**
- **త్వరలో విచారణ తేదీని ప్రకటించే ఛాన్స్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



ఫోన్ ట్యాపింగ్ కేసు హైదరాబాద్‌లో ఇటీవల కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బండి సంజయ్‌పై సిట్ విచారణ జరపాలని నిర్ణయించబడింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సోమవారం జరగబోయే సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం) విచారణకు హాజరు కాలేనని ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్ పై పార్లమెంటులో జరగనున్న చర్చ కారణంగా తప్పనిసరిగా పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావాల్సి ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బండి సంజయ్ ఒక ప్రకటనలో, "రేపు సిట్ విచారణకు హాజరు కాలేను. ఆపరేషన్ సింధూర్ పై పార్లమెంటులో చర్చ జరుగుతున్న కారణంగా ఇది సాధ్యం కాదు. అయినప్పటికీ, త్వరలోనే సిట్ విచారణకు హాజరయ్యే తేదీని తెలియజేస్తాను" అని పేర్కొన్నారు. ఈ పరిణామం సంబంధిత వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ బాధ్యతల కారణంగా ఆయన నేడు హాజరు కాలేకపోవడం గమనార్హం. ఆయన త్వరలో విచారణ తేదీని ప్రకటించే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

# అన్నీ ఆలోచించే రాజీనామా

- **నా రాజీనామా వెనుక ఎలాంటి కుట్రలేదు**
- **బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే పదవికీ రిజైన్ చేస్తా**
- **గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



హైదరాబాదులోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే బీజేపీకి రాజీనామా చేయడం తెలిసిందే. బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని వెల్లడించారు. తాజాగా ఆయన తన రాజీనామాపై మరోసారి స్పందించారు. తన రాజీనామా వెనుక ఎలాంటి కుట్ర లేదని స్పష్టం చేశారు. ఎవరి వల్ల పార్టీకి డ్యామేజి జరిగిందో, ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానానికి చెప్పడానికి ప్రయత్నించానని వెల్లడించారు. లక్షల మంది కార్యకర్తలు బీజేపీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఒక యోధుడు కావాలి అని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తనకు ఫోన్ చేయలేదని, ఆయన ఫోన్ చేసేంతటి పెద్ద వ్యక్తిని కానని రాజాసింగ్ అన్నారు. తాను మళ్లీ బీజేపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నాని, అందుకే కార్యకర్తల బృందాన్ని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి పంపానని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. తాను అన్ని విధాలుగా ఆలోచించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.



# బీసీలకు న్యాయం చేసేది కేసీఆర్ ఒక్కరే

మొదటిపేజీ తరువాయి

రూపొందించిన రూ. 137 కోట్ల అంచనాలు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో రూ. 297 కోట్లకు పెరిగాయన్నారు. కాలువ నిర్మాణం పేరుతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు రూ. 167 కోట్లు దోచుకోవాలనుకున్నారని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు పరిశ్రమలను తెప్పించి తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దాన్ని నిలువు దోపిడి చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించకపోతే కాంగ్రెస్ నేతలు చేస్తున్న దోపిడీ ఆగదన్న కేటీఆర్, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తామన్నారు.

తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 వేల రూపాయలు బాకీ ఉన్నది. చారాణ కోడికి బారాణ మసాలా అన్నట్టు స్వయం సహాయక బృందాలకు రూ. 3000 కోట్లు ఇవ్వాల్సిన రేవంత్ ప్రభుత్వం కేవలం రూ. 300 కోట్లు ఇచ్చి సంబరాలు చేసుకోమంటున్నది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క సారక్క, రాణి రుద్రమ వారసురాళ్లయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చి వాత పెట్టాలి. మొన్న పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధు వేసి ఇప్పుడు పంచాయతీ ఎలక్షన్స్ ఉన్నాయని మళ్లీ రైతుబంధు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ క్యాడర్‌ను కేసీఆరే వచ్చిండని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించండి అని కేటీఆర్ కోరారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనవరిలోనే ఎరువులు కొని బఫర్ స్టాక్ చేసుకునేది. అందుకే ఆయన సీఎంగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదు. టైంకి యూరియా, ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడు. పరకాల నియోజకవర్గంలో ఇండ్లు నిర్మించుకున్న 3 వేల మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సతాయిస్తున్నది. లబ్ధిదారుల తరపున పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోర్టుకు పోతే, న్యాయస్థానం చెప్పినా కూడా రేవంత్ ప్రభుత్వం స్పందించడంలేదు. 3000 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగేదాకా పోరాడుదాం. అసెంబ్లీలో కొట్లాడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

తెలంగాణ షాన్‌గా ఉన్న ఆజం జాహీ మిల్లు సమైక్య పాలనలో మూతపడింది. నాటి సమైక్య పాలకులు ఆజం జాహి మిల్లు భూములను అడ్డుకి పావు సేరు అమ్ముకున్నారు. ఆజం జాహి మిల్లు మూతపడడంతో వరంగల్ జిల్లాలోని పద్మశాలీలు బతుకుదెరువు కోసం భీమండి, సూరత్, షోలాపూర్ వలస పోయారు. అలా వలస పోయిన వాళ్లందర్నీ స్వరాష్ట్రంలో తిరిగి వెనక్కి తెప్పించుకుంటామని ఉద్యమ కాలంలో కేసీఆర్ చెప్పారు. అందుకు అనుగుణంగానే తెలంగాణ వచ్చాక ఇదే వరంగల్ గడ్డపై 1500 ఎకరాల్లో భారత దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, పట్టుదల, నిజాయితీ కారణంగా కేరళకు చెందిన కిటెక్స్ సంస్థ 2400 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టింది. దాంతో పాటు యంగ్ వన్ అనే కొరియా సంస్థ, గణేష్ ఎకో అనే బొంబాయి సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడంతో 2022 23 నాటికి ఒక టెక్స్ టైల్ పార్కులో ఒక యూనిట్‌ను ప్రారంభించాం. శిక్షణ పొందుతున్న ఆడబిడ్డలకు కాకతీయ టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగాలు వచ్చే బాధ్యత మేము తీసుకుంటాము. శ్రామికులుగా సూరత్‌కు వలస పోయిన కార్మికులను తిరిగి పారిశ్రామికులుగా తెలంగాణకు రప్పించేందుకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మడికొండలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన షెడ్లు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నిరుపయోగంగా మారాయని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# సరోగసి పేరుతో చైల్డ్ ట్రాఫికింగ్

- **సృష్టి క్లినిక్ కేసులో సంచలన విషయాలు వెల్లడించిన పోలీసులు**
- **వేరే మహిళకు పుట్టిన బిడ్డను తీసుకొచ్చి సరోగసి ద్వారా పుట్టిందని నమ్మించారు**
- **ఢిల్లీకి చెందిన గర్భిణిని ఫ్లైట్‌లో విశాఖకు తీసుకొచ్చి డెలివరీ**
- **ఆ బిడ్డనే దంపతులకు ఇచ్చారు**
- **బిడ్డను ఇచ్చినందుకు ఢిల్లీకి చెందిన మహిళకు రూ.90వేలు ఇచ్చారు**
- **సరోగసి కోసం దంపతుల దగ్గర మొత్తం రూ.40 లక్షలు వసూలు చేసిన డా.నమ్రత :డీసీపీ రష్మి పెరుమాళ్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ క్లినిక్‌పై దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సరోగసి పేరుతో అక్రమ చైల్డ్ ట్రాఫికింగ్ జరిగిందని పోలీసులు స్పష్టంచేశారు. నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడించిన వివరాలు సంచలనంగా మారాయి. సృష్టి క్లినిక్‌లో సరోగసి పద్ధతిలో బిడ్డను కల్పిస్తామని చెబుతూ, వాస్తవానికి వేరే మహిళకు పుట్టిన బిడ్డను ఇవ్వడం ద్వారా దంపతులను మోసం చేశారని పోలీసులు తెలిపారు. ఢిల్లీకి చెందిన ఒక గర్భిణి మహిళను ఫ్లైట్‌లో విశాఖపట్నానికి తీసుకొచ్చి, అక్కడ డెలివరీ చేయించారని రష్మి పెరుమాళ్ తెలిపారు. పుట్టిన బిడ్డను ఆంధ్రప్రదేశ్‌లోని ఒక దంపతులకు సరోగసి బిడ్డ అని నమ్మించారు. సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత దంపతుల వద్ద నుండి రూ.40 లక్షలు వసూలు చేసినట్టు పోలీసులు చెబుతున్నారు. అదే సమయంలో బిడ్డను ప్రసవించిన ఢిల్లీ మహిళకు రూ.90,000 ఇచ్చినట్లు విచారణలో తేలింది. ఈ మొత్తం లావాదేవీలన్నీ సరోగసి సేవల పేరిట మోసపూరితంగా నిర్వహించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. డీసీపీ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ.. సరోగసి పేరుతో మోసం మాత్రమే కాకుండా, చైల్డ్ ట్రాఫికింగ్ జరుగుతోందన్నారు. బిడ్డను ఇతర మహిళ నుంచి తెచ్చి సరోగసి బిడ్డ అని చెప్పి దంపతులను మోసం చేశారన్నారు. నమ్రతపై ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో 10కి పైగా కేసులు నమోదయ్యాయని ఆమె వెల్లడించారు. IVF విఫలతలు, సరోగసి అక్రమాలు ఈ కేసుల్లో ప్రధానంగా ఉన్న అంశాలు అని డీసీపీ రష్మి పెరుమాళ్ పేర్కొన్నారు. నమ్రతపై బాధితులు ఫిర్యాదులు చేయకుండా అడ్డుకునే ప్రయత్నాలు కూడా బయటపడ్డాయి. తన కొడుకు జయంత్ అడ్వకేట్ కావడం వలన, కోర్టు కేసుల పేరుతో బాధితులను బెదిరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.



# కన్న బిడ్డను బస్టాండ్‌లో వదిలేసి..

మొదటిపేజీ తరువాయి

పరిచయం ఏర్పడింది. ఇన్‌స్టాగ్రామ్‌లో తరచూ చాటింగ్ చేసుకోవడం ద్వారా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. అది కాస్త ప్రేమగా మారింది. ఈ క్రమంలో ఇద్దరూ కలుసుకోవాలని అనుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఆ యువకుడిని కలవాలనే ఆశతో తన ఐదేళ్ల కొడుకును వెంటబెట్టుకుని నల్గొండకు వచ్చింది. బస్టాండ్‌లో దిగిన వెంటనే సదరు యువకుడికి ఫోన్ చేయడంతో బైక్‌పై వచ్చాడు. అక్కడకు వచ్చిన తర్వాత యువకుడు తన వెంటన రమ్మని బలవంతం చేశాడు. దీంతో అతనితోనే వెళ్లిపోవాలని సదరు మహిళ కూడా భావించింది. అయితే ఆమెకు కన్న బిడ్డనే అడ్డంకిగా కనిపించాడు. ప్రియుడి మోజులో పడిన ఆ మహిళ.. కన్న బిడ్డను దిక్కు లేని అనాథగా బస్టాండ్‌లో వదిలేసింది. బస్టాండ్‌లోని ఒక బెంచి మీద కూర్చోబెట్టి.. యువకుడి బైక్‌పై వెళ్లిపోయింది. అమ్మా అమ్మా అని బిక్కుబిక్కు మంటూ బస్టాండ్‌లో ఏడ్చుకుంటూ ఉండిపోయిన బిడ్డను గమనించిన తోటి ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆర్టీసీ సిబ్బంది నల్గొండ టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు చిన్నారి చెప్పిన వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. అక్కడి పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఓ యువకుడి బైక్‌పై మహిళ వెళ్లడం గమనించి.. ఆమె ఆచూకీని కనిపెట్టారు. ప్రేమ పేరుతో మహిళను తీసుకెళ్లిన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే మహిళ భర్తకు సమాచారం అందించి, బిడ్డను అప్పగించారు. మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి.. భర్త, కుమారుడితో వెళ్లాలని సూచించారు.

# కొంపలో కుంపటి

- **కొండాపూర్‌లో సర్వీస్ అపార్ట్మెంట్‌లో రేవ్ పార్టీ**
- **పక్కా సమాచారంతో పట్టుకున్న ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు**
- **2 కేజీల గంజాయి సీజ్, 9 మంది అరెస్ట్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



ఇటీవలి కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా వినిపిస్తున్న మాట 'రేవ్ పార్టీ'. ఆ మధ్య బెంగళూరులో, ఈ మధ్య సింగర్ సావిత్రి రేవ్ పార్టీలు వార్తల్లో నిలిచాయి. రేవ్ పార్టీలో వంద మందికి పైగా సెలబ్రెటీలు, బడా బాబుల పిల్లలు, రాజకీయ నేతల కుమారులు పట్టుబడుతున్నారు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా.. రేవ్ పార్టీలు మాత్రం ఆగడం లేదు. తాజాగా హైదరాబాద్ నగరంలో మరో రేవ్ పార్టీ వెలుగు చూసింది. కొండాపూర్‌లో ఏకంగా ఓ సర్వీస్ అపార్ట్మెంట్‌లో రేవ్ పార్టీ జరిగింది. పోలీసుల దాడిలో 2 కేజీల గంజాయి సహా మరిన్ని మత్తు పదార్థాలు సీజ్ అయ్యాయి. ఈ రేవ్ పార్టీలో 9 మందిని అరెస్ట్ చేశారు. వీకెండ్ వచ్చిందంటే చాలు సర్వీస్ అపార్ట్మెంట్‌లో మద్యం విందులు, డ్రగ్స్ వినియోగాలు, అమ్మాయిలు, డాన్సులు.. ఇలా ఇంకెన్నో కొండాపూర్ ఏరియాలో జరుగుతున్న చిత్ర విచిత్రాలు. కొండాపూర్ ఎస్వీ నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్‌లో ఏపీకి చెందిన కొన్ని ముఠాలు రేవ్ పార్టీ నిర్వహిస్తున్నారు. వీకెండ్ సందర్భంగా ఏపీ నుంచి తీసుకువచ్చి ఇక్కడ రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నారు. రేవ్ పార్టీని శనివారం రాత్రి నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బిటీం ఎస్సై సంధ్య, ఇతర సిబ్బంది కలిసి దాడి చేశారు. అందరిని శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు అనే కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా మారు పేరులతో రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నారు. నకిలీ బ్యాంక్ అకౌంట్, నకిలీ ఆధార్ కార్డులతో మనుషులను తీసుకువచ్చి రెండు రోజుల పాటు ఎంజాయ్ చేయించి తీసుకు వెళుతుంటారు. ఈ ముఠాను ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. రేవ్ పార్టీలో 2.080 కేజీల గంజాయి, 50 ఓజీ కుష్ గంజాయి, 11.57 గ్రాముల మ్యాజిక్ మష్రూమ్, 1.91 గ్రాముల చరస్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నాలుగు కార్లు, 11 సెల్ ఫోన్లను సీజ్ చేసి.. 9 మందిని అరెస్ట్ చేశారు. కింగ్ కెన్ షేర్, డ్రగ్స్ సరఫరాదారు రాహుల్, ఆర్గనైజర్ ప్రవీణ్ కుమార్ అలియాస్ మన్నే, అశోక్ కుమార్, ఆర్గనైజర్ సమ్మెల సాయి కృష్ణ, హిట్ జోసఫ్, తోట కుమార స్వామి, అడపా యశ్వంత్ శ్రీ దత్, సమత, తేజలను ఎస్వీ నిలయం సర్వీస్ అపార్ట్మెంట్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు మరో ముగ్గురుపై కూడా కేసు నమోదు చేశారు. వారు పరారీలో ఉన్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ రేవ్ పార్టీలో ఇంకెవరి హస్తమైనా ఉందా అని పోలీసులు ఆరా తీస్తున్నారు.

# టీమిండియా అద్భుతం..టెస్ట్ డ్రా

మొదటిపేజీ తరువాయి



భారత్‌కు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (0), సాయి సుదర్శన్ (0) పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరారు. దీంతో భారత్ 0 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ దశలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (103) కేఎల్ రాహుల్ (90) తో కలిసి మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. గిల్ అద్భుత సెంచరీ సాధించగా, రాహుల్ కూడా చక్కటి బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. రాహుల్ 90 పరుగుల వద్ద ఔటైన తర్వాత, గిల్ కూడా 103 పరుగుల వద్ద జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు.

అయితే, అనంతరం క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్ (101 నాటౌట్), రవీంద్ర జడేజా (107 నాటౌట్) వీరోచిత పోరాటం చేశారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు అజేయంగా 203 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లారు. సుందర్, జడేజా ఇద్దరూ అద్భుత సెంచరీలు సాధించి భారత జట్టును సురక్షితమైన స్థితికి చేర్చారు. ఐదో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 425 పరుగులు చేసింది. ఇంగ్లండ్‌కు మరో 6 వికెట్లు అవసరం కాగా, భారత్ భారీ ఆధిక్యాన్ని సాధించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

ఈ మ్యాచ్ డ్రా కావడంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ 21 ఆధిక్యంలో కొనసాగుతుంది. చివరిదైన ఐదో టెస్టు జూలై 31 నుంచి లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో ప్రారంభమవుతుంది.

**మ్యాచ్ వివరాలు**

మాంచెస్టర్‌లో జూలై 23 నుంచి జూలై 27 వరకు జరిగిన ఈ టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

**భారత్ తొలి ఇన్నింగ్స్:**

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (58), సాయి సుదర్శన్ (61), రిషబ్ పంత్ (54) అర్ధ సెంచరీలు సాధించారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ ఐదు వికెట్లు తీసి భారత్‌ను కట్టడి చేశాడు.

**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్:**

జో రూట్ (150), కెప్టెన్ బెన్ స్టోక్స్ (141) సెంచరీలతో చెలరేగారు. జాక్ క్రాలీ (84), బెన్ డకెట్ (94) కూడా రాణించడంతో ఇంగ్లండ్ ఏకంగా 669 పరుగులు చేసింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు పడగొట్టగా, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో 2 వికెట్లు సాధించారు. దీంతో ఇంగ్లండ్‌కు 311 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.






# సందడిగా చిన్నారుల ఫ్యాషన్ షో

హైదరాబాద్ నగరంలో వీకెండ్ సందడి మొదలైంది. హైటెక్స్‌లో చిన్నారుల ఫ్యాషన్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధునిక ఫ్యాషన్ హంగులతో చిన్నారుల ర్యాంప్‌వాక్ అందరిని ఆకట్టుకుంది.

**- హైదరాబాద్, ప్రజాస్వరం**










# ఈత మొక్కలు నాటిన గౌడ సంఘం సభ్యులు



**శామీర్‌పేట, జూలై 27 (ప్రజా స్వరం) :**
ఈత మొక్కలను గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాటారు. మండల కేంద్రం శామీర్ పేట గౌడ సంఘానికి ఎక్సైజ్ శాఖ వారు ఈత మొక్కలను అందజేయగా ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నాటారు. ఎక్సై శాఖ ఆధ్వర్యంలో శామీర్ పేట గౌడ సంఘానికి 300 మొక్కలు అందజేయగా ఆ మొక్కలను శామీర్ పేట పెద్ద చెరువు కాల్వ గట్టుపై సంఘం సభ్యులు నాటారు. ఈత మొక్కలు అందజేసిన ఎక్సైజ్ శాఖ అధికారులకు శామీర్ పేట గౌడ సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.





# గుమ్మడిదలలో మన్ కీ బాత్

**గుమ్మడిదల, జూలై 27 (ప్రజాస్వరం ) :**
తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారి ఆదేశాల మేరకు ఉమ్మడి దల మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో భారత్ దేశ ప్రధాని మోడీ ప్రత్యక్ష ప్రసారం మన్ కీ బాత్ 124వ భాగం ప్రత్యక్ష ప్రసారాన్ని మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ సీనియర్ నాయకుల తో కలిసి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అంక గల సహదేవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పలుగు గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పోర్చుగారి రవీందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చింతల యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, భూత్ అధ్యక్షులు కానుకుంట ముత్యాల గౌడ్, మురళి చారి, గంగా గౌడ్, మురళి యాదవ్ తదిరులు పాల్గొన్నారు.



# అన్నారంలో బోనాల ఉత్సవాలు

**గుమ్మడిదల, జులై 27(ప్రజాస్వరం) :**
గుమ్మడిదల మండలంలోని అన్నారం మున్సిపల్ లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలను ఆటపాటలతో అమ్మ వారికి బోనాలు,తోట్టలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండలం అధ్యక్షులు కావలి ఐలేష్, ముద్రాజ్ సంఘం నాయకులు దేశబోయిన, దశరథ దర్గా స్వామి, బుడాల రవి, మస్కూరి సంజీవ చింత గుడ్డి అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్

**శామీర్‌పేట, జూలై 27(ప్రజా స్వరం) :**
ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళ తన హ్యాండ్ బ్యాగ్ ను ఆటోలో మర్చిపోయింది. ఇది గమనించిన ఆటో డ్రైవర్ బ్యాగును శామీర్ పేట పోలీసులకు అందజేశాడు. శనివారం సాయంత్రం శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో నంద కిషోర్ కు చెందిన టిఎస్ 36 టిఎ 3028 నెంబర్ ఆటోలో ఓ మహిళ ప్రయాణించింది. ఆ ఆటోలో ఆ మహిళ తన హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోయి వెళ్ళింది. ఇది గమనించిన ఆటో డ్రైవర్ నందకిషోర్ ఆ బ్యాగును శామీర్ పేట పోలీస్ లకు అందజేశారు. ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ విచారణ జరిపి అల్వాలకు చెందిన నల్లగళ్ల రాణిదిగా గుర్తించారు. వెంటనే ఆమెకు సమాచారం అందించి ఆదివారం ఆ బ్యాగును ఆమెకు అందజేశారు. బ్యాగును అందించిన నందకిషోర్ ను ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ను శాలువాతో సన్మానించి అభినందించాడు. బ్యాగు మర్చిపోయిన మహిళ తన బ్యాగులో విలువైన వస్తువులు, ఫోను నగదు ఉన్నందున చాలా బాధపడ్డానని, ఎక్కడ వెతికిన లభించలేదన్నారు. బాధపడుతున్న తరుణంలో పోలీసులు ఫోన్ చేసి బ్యాగు లభించిందని చెప్పడంతో ధైర్యం వచ్చిందన్నారు. తన బ్యాగులో విలువైన వస్తువులు అలాగే ఉండడంతో శామీర్ పేట పోలీసులకు ఆ మహిళ కృతజ్ఞతలు తెలియజేశారు.







# జీనోమ్ వ్యాలీ సీఐకి ఘన సన్మానం

**కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్ రావు**

శామీర్‌పేట, జూలై 28 (ప్రజా స్వరం) : శామీర్ పేట కాంగ్రెస్ పేట మండలం తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన సీఐ గురవయ్యను ఆదివారం ఘనంగా సన్మానించిన శామీర్ పేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగరావు.

## రెయిన్ కోట్ కొంటున్నారా?

# ఇది మస్ట్‌గా చెక్ చేసుకోండి





వర్షా కాలంలో బయటకు వెళ్లాలంటే తప్పనిసరిగా ఉండాల్సిన వస్తువులలో ఒకటి గొడుగు అయితే, మరోటి రెయిన్ కోట్. గొడుగు విషయంలో పెద్దగా ఆలోచించాల్సింది ఏమీ ఉండదు. వెళ్లామా కొన్నామా వాడామా అన్నట్టుగా ఉంటుంది. అదే రెయిన్ కోట్ విషయంలో మాత్రం తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి మోడల్ తీసుకుంటున్నాం. సౌకర్యంగా ఉంటుందా లేదా, సరైన విధంగా వాటర్ ని అబ్జార్బ్ చేసుకుంటుందా. ఇలా ఎన్నో విధాలుగా చెక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే..కేవలం ఇవే కావు. పర్ఫెక్ట్ రెయిన్ కోట్ కొనాలంటే తప్పనిసరిగా కొన్ని విషయాలు చెక్ చేయాలి. ముఖ్యంగా ఓ 5 పాయింట్స్ మాత్రం కచ్చితంగా గమనించాలి. ఫ్యాబ్రిక్ ఎలా ఉందని చెక్ చేయడం నుంచి ఎంత లెంత్ ఉండాలి అనే వరకూ అన్ని వివరాలు తెలుసుకుందాం.

## ఫ్యాబ్రిక్

రెయిన్ కోట్ ఎందుకు వేసుకుంటాం. ఇదేం ప్రశ్న అని అనుకోకండి. రెయిన్ కోట్ వేసుకునేది ఎందుకంటే వర్షంలో వెళ్లినా తడవకుండా ఉండేందుకు. కానీ కొన్ని రకాల రెయిన్ కోట్స్ సరిగ్గా పని చేయవు. అంటే..అవి వేసుకున్నా సరే మొత్తం తడిసిపోతారు. అందుకు కారణం ఏంటంటే..ఫ్యాబ్రిక్ సరైన విధంగా లేకపోవడం. వాటర్ ప్రూఫ్ ఫ్యాబ్రిక్ లేకపోతే పరిస్థితి ఇలాగే ఉంటుంది. అందుకే తప్పనిసరిగా రెయిన్ కోట్ కొనేటప్పుడు అది వాటర్ ప్రూఫా కాదా అన్నది చెక్ చేయాలి. కాకపోతే ఇందులోనూ రకరకాల క్వాలిటీస్ ఉంటాయి. హైక్వాలిటీ వాటర్ ప్రూఫ్ ఫ్యాబ్రిక్ కావాలంటే కాస్తంత ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వర్షంలో తడవకుండా ఉండాలన్నా, ఎక్కువ కాలం పాటు మన్నికగా ఉండాలన్నా ఇవే మంచిది. పైగా ఈ తరహా కోట్స్ ని టెస్ట్ చేస్తారు. వాటిపై నీళ్లు స్ప్రే చేసి ఎంత వరకూ ఈ ఫ్యాబ్రిక్ సరైన విధంగా పని చేస్తోందో గమనిస్తారు. ఇలాంటి కోట్స్ వాటర్ పడగానే వాటిని పీల్చేసుకుంటాయి. పైగా తడి కూడా తెలియదు. మామూలు కోట్ అయితే మాత్రం నీరు పడగానే పూర్తిగా తడిసిపోతుంది.

## స్టిచింగ్ బానే ఉందా

వాటర్ ప్రూఫ్ అని చెప్పి అమ్ముతారు. కానీ తీరా మీరు వాడుతున్నప్పుడు లోపల అంతా బాగా తడిగా, ముకికిగా అనిపిస్తుంది. అందుకు కారణం ఏంటంటే లోపల వాడే క్లాథ్ కూడా సరిగ్గా ఉండకపోవడం. సరైన విధంగా వీటిని స్టిచ్ చేయకపోయినా, మంచి క్లాథ్ వాడకపోయినా వెంటనే తడిసిపోతుంది. అయితే కాస్త క్వాలిటీ ఉన్న రెయిన్ కోట్స్ లో అయితే ఇలాంటి ఇబ్బంది లేకుండా లోపల కూడా వాటర్ ప్రూఫ్ టేప్స్ వాడతారు. అంటే ఎక్కడికక్కడ సీల్ చేసేస్తారు. అప్పుడే ఇది పూర్తిగా వాటర్ ప్రూఫ్ రెయిన్ కోట్ లా మారుతుంది. మీరు గమనిస్తే..ఇలాంటి వాటర్ ప్రూఫ్ రెయిన్ కోట్స్ అన్నీ బరువు చాలా తక్కువగా ఉంటాయి. వాటికి వాడే క్లాథ్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. అయితే ఇంత అల్కగా ఉన్నప్పటికీ అసలు తడవవు. స్టిచింగ్స్ వద్ద ఎలాంటి డ్యామేజ్ లేకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇక్కడ సరిగ్గా లేకపోతే చాలా త్వరగా తడిసిపోయేందుకు అవకాశముంటుంది.



## ఇది కూడా చెక్ చేయాలి

తలపైన కూడా కవర్ అయ్యేలా చూసుకోవడం బెటర్. దీన్నే హుడీ అంటారు. ఈ హుడీ కూడా సరైన విధంగా ఉండాలి. అయితే..ఈ హుడీ తలపై సరైన విధంగా ఉండాలంటే అడ్జస్ట్ మెంట్ తప్పనిసరిగా ఉండాలి. గాలి బాగా వచ్చినప్పుడు ఇది పక్కకు తొలగిపోయే అవకాశం ఉంటుంది. దీని వల్ల తల తడిసిపోతుంది. అలా కాకుండా అడ్జస్ట్ మెంట్ ఉండే విధంగా చెక్ చేసుకోవాలి. ఇలా ఉంటే ఎంత గాలి వచ్చినా తలకు అలా పట్టి ఉంటుంది. ముందు భాగంలో థ్రెడ్స్ ఉండేలా చూసుకోవాలి. దీని వల్ల లూజ్ చేసుకోడానికి, టైట్ చేసుకోడానికి సులువుగా ఉంటుంది. ఎక్కువ దూరం నడవాల్సి వచ్చినప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇక వీటితో పాటు మరో విషయం కూడా తప్పనిసరిగా గమనించాలి. అదేంటంటే.. బ్రీథబిలిటీ. అంటే..ఎంత వరకూ గాలి ఆడుతోందన్నది చెక్ చేయాలి. లేదంటే వేసుకున్న కాసేపటికే ఉక్కపోసి చెమటలు పట్టేస్తాయి.

## బ్రీథబిలిటీ

ఇందాక చెప్పుకున్నట్టుగా రెయిన్ కోట్ కి కచ్చితంగా బ్రీథబిలిటీ ఉండేలా చూసుకోవాలి. అంటే..వేసుకున్న తరవాత సౌకర్యంగా ఉండాలి. ఎలాంటి ఇబ్బంది ఉండకూడదు. అదే సమయంలో గాలి ఆడే విధంగా ఉండాలి. వేసుకున్న వెంటనే చెమటలు పట్టినట్టు, ఉక్కిరిబిక్కిరి అయినట్టు అనిపిస్తే దాని వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. అందుకే అలాంటి ఫ్యాబ్రిక్ నే ఎంచుకోవాలి. ఎప్పటికప్పుడు నీరు ఆవిరైపోయే విధంగా ఉండాలి. బ్రీథబిలిటీ ఎక్కువగా ఉండే ఫ్యాబ్రిక్స్ వాడితేనే ఈ సౌకర్యం ఉంటుంది. తేమను ఎక్కువ సేపు పట్టి ఉంచకుండా ఎప్పటికప్పుడు ఈ ఫ్యాబ్రిక్స్ రిలీజ్ చేసేస్తాయి. ఫలితంగా దుర్వాసన రావడం, బరువుగా అనిపించడం లాంటి సమస్యలు రానే రావు. లైట్ వెయిట్ వాటర్ ప్రూఫ్ జాకెట్స్ కి వాడే ఫ్యాబ్రిక్స్ లో ఈ బ్రీథబిలిటీ ఎక్కువగా ఉంటుంది. అందుకే.. ఇలాంటివి ఎంపిక చేసుకుంటే మంచిది.

## పొడవు

రెయిన్ కోట్స్ లో తప్పనిసరిగా చెక్ చేసుకోవాల్సిన మరో విషయం లెంథ్. ఎంత పొడవు ఉంటే అంత మంచిది. బయటకు వెళ్లినప్పుడు, ఎక్కువ దూరం నడవాల్సి వచ్చినప్పుడు, బయట నిలబడి ఏదైనా పని చేయాల్సి వచ్చినప్పుడు కచ్చితంగా లెంత్ ఎక్కువగా ఉండే రెయిన్ కోట్స్ వాడాల్సి ఉంటుంది. పైగా లెంత్ ఎక్కువగా ఉండడం వల్ల మొత్తం బాడీ అంతా కవర్ అవుతుంది. తడవడానికి అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. అయితే..మార్కెట్ లో ఇలాంటి ఫుల్ బాడీ రెయిన్ కోట్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఇప్పుడు చెప్పిన విషయాలన్నీ చెక్ చేసుకుని కొనుగోలు చేసుకుంటే మంచిది.



# మిల్కీ బ్యూటీ ఘాటు ఫోజులు

మిల్కీబ్యూటీ తమన్నా చేస్తున్న అందాల రచ్చ అంతా ఇంతా కాదు. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ఘాటు ఫొటోషూట్లను పోస్టు చేస్తూనే ఉంది ఈ బ్యూటీ. ఆమె వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతోంది. ఓ వైపు సినిమాలు, ఇంకో వైపు స్పెషల్ సాంగ్స్, వెబ్ సిరీస్ లతో క్షణం తీరిక లేకుండా గడుపుతోంది. ఇలాంటి టైమ్ లోనూ తన ఫ్యాన్స్ ను దృష్టిలో ఉంచుకుని సోషల్ మీడియాలో రెచ్చిపోతోంది. తాజాగా ఆమె నాటు సొగసులను ఆరబోసింది. టాప్ లెస్ ట్రీట్ ఇచ్చేసింది. ఇందులో టాప్ నుంచి తన ముందరి అందాలను పరిచేసింది. ఇందులో ఘాటుగా అందాలను చూపించేసింది. తమన్నా అందాలను చూసిన తర్వాత కుర్రాళ్లు ఊరుకుంటారా.. ఓ రేంజ్ లో వాటిని వైరల్ చేసేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఇద్దరు పిల్లలు కావాలి



నాగచైతన్య, శోభిత మ్యారేజ్ లైఫ్ ను ఎంజాయ్ చేస్తున్నారు. ఇటు కెరీర్ లోనూ నాగచైతన్య జోష్ మీద సాగుతున్నాడు. రీసెంట్ గానే తండేల్ తో మంచి హిట్ అందుకున్నాడు. ఈ మూవీ తర్వాత కార్తీక్ దండుతో థ్రిల్లర్ మిస్టరీ మూవీ చేయబోతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చైతూ.. పర్సనల్ లైఫ్ గురించి ఓపెన్ అయ్యాడు. వరుస సినిమాలతో బిజీగా ఉంటున్నా. ఈ గ్యాప్ లో శోభితకు టైమ్ ఇవ్వలేకపోతున్నాను. తనతో గడపాలని ఉంది. అందుకే టైమ్ దొరికితే ఆమెతోనే ఉంటున్నా. మా ఇద్దరి మధ్య గ్యాప్ రావొద్దని కొన్ని రూల్స్ పెట్టుకున్నాం. ఆమెకు రేసింగ్ ట్రాక్ మీద డ్రైవింగ్ నేర్పించా. నాతో పాటు డ్రైవింగ్ కు వస్తోంది. నాకు పెద్దగా కోరికలు లేవు. నాకు 50 ఏళ్లు వచ్చేసరికి ఇద్దరు పిల్లలతో ఆడుకోవాలని ఉంది. కొడుకు పుడితే రేసింగ్ నేర్పిస్తా. కూతురు పుడితే ఆమెకు ఏది నచ్చితే అది చేయిస్తా. కుటుంబంతో హ్యాపీగా గడుపుతా. ఇంతకు మించి పెద్దగా కోరికలు ఏమీ లేవు. ప్రస్తుతానికి మంచి సినిమాలు లైన్ లో పెట్టడానికి ప్రయత్నిస్తున్నా. ఇక మీదట రొటీన్ లవ్ స్టోరీలు కాకుండా డిఫరెంట్ కథలతోనే సినిమాలు చేయాలని ఉంది' అంటూ చెప్పుకొచ్చాడు నాగచైతన్య. ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలోవైరల్ అవుతున్నాయి.

# మెల్‌బోర్న్ ప్రజలను వణికించిన ఎన్టీఆర్ మాస్ క్రేజ్



ఈ పనితో ఆ దేశ ప్రజలను వణికించేశారు. ఇక అసలు విషయం ఏంటంటే యంగ్ టైగర్ ఎన్టీఆర్ హిందీ డబ్బింగ్ మూవీ వార్ 2 నుంచి ఓ పవర్ ఫుల్ ట్రైలర్ రిలీజ్ అయింది. అయితే ఈ ట్రైలర్ రిలీజ్ ను సెలబ్రేట్ చేసుకోవాలనుకున్న మెల్ బోర్న్ యంగ్ టైగర్ హార్డ్ కోర్ ఫాన్స్ ఎన్టీఆర్ వార్ 2 అంటూ ఆకాశంలో రాపించారు. ఇక ఇది చూసిన మెల్ బోర్న్ వాసులు షాక్ అయ్యారు. వార్ అని రాసి ఉండటంతో దానిని ప్రమాదానికి సంకేతంగా భావించి నెట్టింట వణిక పోతూ పోస్టులు పెట్టారు. అయితే మెల్ బోర్న్ వాసుల పోస్టులు చూసిన తారక్ ఫాన్స్ తీరిగ్గా తమ అభిమాన హీరో ఎన్టీఆర్ చేస్తున్న సినిమా పేరు వార్ 2 అని ఆ సినిమాకు ప్రమోషన్స్ కల్పించేందుకు ఇలా చేశామంటూ చెప్పారు. దీంతో పరేషానయిన కొంతమంది మెల్ బోర్న్ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే వారు చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎన్టీఆర్ ఫాన్స్ ను నవ్వుకునేలా చేస్తున్నాయి.



# సోషల్ మీడియాలో పనిలేనోళ్ళు ఎక్కువయ్యారు

సోషల్ మీడియాలో తరచుగా సెలబ్రిటీలపై ట్రోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ట్రోలింగ్‌లు, ప్రతికూల వ్యాఖ్యలపై నటీనటులు అప్పుడప్పుడు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తునే ఉన్నారు. తాజాగా ఈ విషయంలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో వచ్చే అనవసర విమర్శలపై రకుల్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియా ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. దురదృష్టవశాత్తూ, మన దేశంలో చాలా మందికి ఎలాంటి పనిలేదు. వారందరికీ ఉచిత డేటా ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, ఇతరుల జీవితాల గురించి కామెంట్స్ చేయడం తప్ప వారికి ఇంకేమీ పనిలేకుండా పోయింది" అని అన్నారు. కాగా రకుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సెలబ్రిటీలు ఎదుర్కొంటున్న వేధింపులు, ట్రోలింగ్‌కు అద్దం పడుతున్నాయి. ఉచిత డేటా ప్లాన్‌ల లభ్యత, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం వల్ల ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు సులభంగా చేరువయ్యారని, అయితే దీనిని దుర్వినియోగం చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని ఆమె పరోక్షంగా అభిప్రాయపడ్డారు.



# లక్కీ ఛామ్ అయిపోతున్న సందీప్ వంగా

దర్శకులు ఒకప్పట్లా డైరెక్షన్‌తోనే సరిపెట్టుకోవట్లేదిప్పుడు.. చాలా చేస్తున్నారు వాళ్ళు. తమకు ఇష్టమైన హీరోల కోసం అప్పుడప్పుడూ యాంకర్లు కూడా అవుతున్నారు. హరీష్ శంకర్, అనిల్ రావిపూడి ఇప్పటికే ఇది చేసారు. ఈ లిస్టులో సందీప్ వంగా కూడా చేరిపోయారు.. విడుదలకు ముందు ఈయనతో ఇంటర్వ్యూ సెంటిమెంట్‌గా ఫీల్ అవుతున్నారు కొందరు హీరోలు. కింగ్డమ్ సినిమా కోసం విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో కలిసి సందీప్ వంగా స్పెషల్ ఇంటర్వ్యూ ఒకటి చేసారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. ఈ ఇంటర్వ్యూ త్వరలోనే రానుంది.. గతంలో దేవర సినిమాకు కూడా ఎన్టీఆర్‌ను ఇంటర్వ్యూ చేసారు సందీప్. సందీప్ ఇంటర్వ్యూ చేసిన దేవర బ్లాక్‌బస్టర్.. దానికి ముందు ట్రిపుల్ ఆర్ విడుదల సమయంలో రాజమౌళిని కూడా స్పెషల్ ఇంటర్వ్యూ చేసారు వంగా. ఇది కూడా బ్లాక్‌బస్టరే. తాజాగా కింగ్డమ్ సినిమాకు ఇంటర్వ్యూ చేసారు ఈ దర్శకుడు. ఈ లెక్కన సెంటిమెంట్ వర్కౌట్ అయితే.. రౌడీ బాయ్ సినిమా కూడా బాక్సాఫీస్ బద్దలు కొడుతుందేమో..? అదే జరగాలని కోరుకుంటున్నారు అభిమానులు కూడా.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999